## మద్యం "టెండర్" డ్రా ద్వారా పొందివారు ఒకరు ...

# గుత్తే దారుగా మరొకరు

- మద్యం వ్యాపారంలో కొత్త ట్రెండు సర్కార్ టెండర్లకు "రి"టెండర్లు
- ఎక్సైజ్ అధికారులకు సవాలుగా మారిన మరో "గుత్తే దారు" అంశం



2 లో

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 6-11-2025 | పేజీలు: 16





భక్తజనసమైన గూడెం గుట్ట



## వాంకిడిలో అక్రమ పట్టా వెలుగులోకి

- నా భూమిని వేరే వారికి పట్టా చేశారు న్యాయం చేస్తామని నమ్మిస్తున్నారు
- నిజం నిప్పు లాంటిది.. ముఖ్యమంత్రి అయినా చట్టానికి చుట్టా మా
- కొడుకులు, భర్త లేరని అన్యాయం చేశారు అడిగితే ఇలా
- మీరేం రాస్తారో..నాకు తెలుసు! నేనేం చేస్తానో నాకు తెలుసు?

దాగివున్న అంతర్యం ఏమిటో రెండో శీర్షికలో

5 లో

## ప్రజలలో పోలీసు వ్యవస్థ పై ఉన్న

# గౌరవం పెంచేలా విధులు చేపట్టాలి




- విపిఓ విధానం కచ్చితంగా అమలు చేయాలి
- సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి
- పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల గౌరవంగా వ్య వహరిస్తూ, బాధితుల సమ స్యలను సత్వరమే పరిష్కరిం చాలి
- శిక్షణ తరగతుల ద్వారా నైపు ణ్యతను పెంపొందించుకొని స్టేషన్ రికార్డుల నిర్వహణ చేప ట్టాలి
- కోర్టు డ్యూటీ విధులు, స్టేషన్ రికార్డులు నిర్వహణ సక్ర మం గా చేపట్టాలి
- బేల పోలీస్ స్టేషన్ పరిశీలన :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# మద్యం "టెండర్" డ్రా ద్వారా పొందివారు ఒకరు ...గుత్తే దారుగా మరొకరు

**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మద్యం వ్యాపారంలో ఉమ్మడి ఆది ాబాద్ జిల్లా తో పాటు మంచిర్యాల జిల్లాలో కూడా కొత్త ట్రెండు ప్రారంబం అయింది . సర్కార్ టెండర్లకు రి-టెండర్లు వేయడానికి రంగం సిద్ధం అయింది . మద్యం వ్యాపారంలో కొత్త ట్రెండు మొదలైంది ప్రభుత్వ టెండర్ల ద్వారా లక్కీ డ్రాలో లైసెన్స్ దక్కిన్చుకున్నవారిలో దుకాణాలు నడిపేందుకు ఆసక్తి చూపని వారితో ఇతరులు రి టెండర్లు (అనగా కొనుక్కోవడం ) వేయడం ప్రత్యేక చర్చ గా మారింది. జిల్లలో ఓపెన్ యాక్షన్ ద్వారా రెండు మద్య దుకాణాలను అమ్ముకున్న వ్యవహారం ఇప్పుడు ఆ హాట్ టాపిక్ గా మారింది.డే బాటలో మరికొంద మంది గుత్తే దారులు ప్రయతానలను మొదలు పెట్టిన నట్లు తెలుస్తోంది . వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లాలో 73 మద్యం దుకాణాలకు ప్రభుత్వం టెండర్లను పిలిచింది ఇందులో ముందస్తుగా సిండికేట్ అయి అనేకమంది దరఖాస్తు చేసుకున్నారు. లక్కీ డ్రాలో దుకాణాలను దక్కించుకున్నారు . అయితే కొన్నాళ్లుగా ఈ మద్యము వ్యాపారంలో ఉన్న కొందరికి ఆశించిన స్థాయిలో మద్యం దుకాణాలు డ్రా లో వారికి రాలేదు. సిండికేట్ అయిన కొత్తవారు , అలాగే మద్యము వ్యాపారంలో కొనసాగుతున్నవారు మద్యం వ్యాపారం కొనసాగించడాని టెండర్లలో దుకాణాలు డ్రా లో దక్కించుకున్న అదృ ష్టవంతుల వివ్రలాను అనగా వారి చిరునామాలు, వారికి దక్కని మద్యం దుకాణాల నంబర్లు, వారు పెట్టాలనుకుంటున్న బార్ షాప్ అడ్రస్ లను సేకరించే పనిలో పడ్డారు . చిరునామా దొరికిన వారిని స్వయంగా వారిని సంప్రదిస్తున్నారు. మద్య వ్యాపారం తమ చేతిలోనే ఉండాలన్న ఆలోచనతో మరికొందరు లైసెన్సులు పొందిన వారిపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. దీంతో లక్కీ డ్రా లో మద్యం దుకాణాల పొందిన వ్యక్తులు ఆ దుకాణాలను ఎవరికి అమ్ముకోలో అర్థం కాక , పెట్టిన 3 లక్షల డిపాజిట్ కు వచ్చిన టెండర్ ను ఎన్ని లక్షలకు అమ్ముకోవాలో తెలియక తిక మక పడుతున్నట్లు తెలుస్తోంది. అంతే కాదు తామే పెట్టుబడి పెట్టి వైన్ షాప్ పెట్టి అమ్మకాలు జరిపితే ఎన్ని లక్షల లాభాలు వస్తాయో అని లిక్కర్ వ్యాపారం లో అనుభవం ఉన్నవారిని సంప్రదిస్తున్నారు .డ్రాలో గెలుపొందివారు కొంతమంది తమకు వచ్చిన టెండర్ ఖరీదు 30 నుంచి 60 లక్షల దాకా వేలం లో లాగా కొనడానికి వచ్చిన వారికి ఖరీదు చెబుతూ , చుక్కలు చుపెడుతున్నట్లు సమాచారం . అయితే గతంలో ఎన్నడ లేనివిధంగా జరగలేదని ట్రాక్ వినిపిస్తోంది. జిల్లాలోని కొల్ బెల్ రాంపూర్ , బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాల్లో ఈ బేర సారాలు ఎక్కువగా సాగుతున్నట్లు తెలుస్తోంది . ఇదిలా ఉండగా శ్రీరాంపూర్, ఇతర ప్రాంతాలకు చెందిన 20 మంది మిత్రులు వేర్వేరుగా మద్యం దుకాణాలకు టెండర్లు వేశారు. ప్రభుత్వ ఫీజు 3 లక్షల చొప్పున 60 లక్షలు కట్టారు. అయితే అందులో ఒకరికి మాత్రమే భీమారంలో మద్యం దుకాణం టెండరు డ్రాలో తగిలింది. దాంతో మిగతావారు తలలు పట్టుకుంటు న్నారు అయితే తోటి మిత్రునికి ఒక షాపు రావడంతో మరో రెండు మూడు షాపులను డ్రాలో గెలుపొందిన వారి నుంచి తీసుకోవాలని భావిస్తున్నారు.. ఇలా ఈ వ్యవహారం పరోక్షంగా "రి"టెండర్ల ( కొనుగోలు) వ్యవహారం ఎక్సైజ్ అధికారులకు సవార్ విసినట్లు అయిందని పరిశీలకు భావిస్తున్నారు . ప్రభుత్వ నిర్బంధన ప్రకారము దుకాణ లక్కించుకున్న వారు మాత్రం వైన్ షాప్ లో నడపాలి. కానీ దుకాణాలు పొందిన వారు ఇతరులకు అమ్ముకొని ఎక్సైజ్ అధికారులకు సవాలు విసిరుతున్నారని చర్చ జరుగుతుంది. దీనిపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి. అలాగే పరోక్షంగా "రి"టెండర్ల ( కొనుగోలు) ద్వారా విన్ షాప్ లను నడిపి లబ్ది పొందాలనుకుంటున్న వారి ఆశలు అమిఅతాయో చూడాలి మరి.



# గుర్తింపు సంఘం ఏఐటీయుసి యూనియన్ అభినందనలు

**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థలోని ఎస్ఆర్పీ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో వర్క్మెన్ ఇన్స్పెక్టర్గా సేవలందించిన రాజ్కుమార్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు యూనియన్ తరపున రాజ్కుమార్ కు బుధవారం ఒక కార్యక్రమంలో హృదయపూర్వక అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా ఆ స్థానంలో హెడ్ ఓవర్ మాన్ ఐలవేని శ్రీనివాస్ ను యూనియన్ తరపున వర్క్మెన్ ఇన్స్పెక్టర్గా నియమించారు .ఈ నియామక పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేసి, వారిని ఎస్ఆర్పి ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ సిఎచ్ . వెంకటేశ్వర్లు ,మేనేజర్ శ్రీనివాస్ , వెల్ఫేర్ ఆఫీసర్ ఓంకారి బాబు లకు పరిచయం చేశారు . ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య , పిట్ సెక్రటరీ మోతె లచ్చన్న , మైనింగ్ స్టాఫ్ నాయకులు నారాయణ , ఆంజనేయులు, అజయ్ , అలాగే ఎచ్ఈఎంఎం సెక్షన్ ఇన్చార్జి మల్లయ్య ,పాషా లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# న్యూఢిల్లీలో బొగ్గు గనులలో భద్రతపై ఏర్పాటైన స్టాండింగ్ కమిటీ 50వ సమావేశం



**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** బొగ్గు గనులలో భద్రతపై ఏర్పాటైన స్టాండింగ్ కమిటీ 50వ సమావేశం 11 నెలల తర్వాత నవంబర్ 12న న్యూఢిల్లీలో జరగనుంది. గనులలో భద్రత అంశం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్షణకు సంబంధించిన విషయాలపై సుదీర్ఘంగా చర్చ జరుగుతుంది . ఈ సమావేశం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది ఈ సమావేశానికి బొగ్గు మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు. సిఐఎల్ చైర్మన్, అన్ని సిఐఎల్ అనుబంధ సంస్థల సిఎండిలు, టెక్నాలజీ డైరెక్టర్, సింగరేణి సిఎండి , ప్రైవేట్ బొగ్గు కంపెనీల సిఎండిలు హాజరవుతారు. కమిటీ యొక్క 49వ సమావేశం 17, డిసెంబర్, 2024 న జరిగింది. మునుపటి 48 వ సమావేశం డిసెంబర్, 2022 లో జరిగింది, ఇది రెండేళ్ల విరామం. గత సమావేశం జరిగి దాదాపు ఒక సంవత్సరం అయింది.

# భక్తజనమైన గూడెం గుట్ట



తరలివచ్చిన లక్షలాది మంది భక్తులు

1314మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు

**దండేపల్లి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టపై కొలువైన రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి మహాజాతర జరిగింది. పలు రాష్ట్రల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తజనంతో నిండిపోయింది. ఆలయ సమీపంలోని గోదావరి నదిలో భక్తులు స్నానాలు ఆచరించారు.అనంతరం ఆలయానికి వచ్చి సత్యదేవుడిని దర్శించుకున్నారు. గుట్ట కింద నుంచి ఘాట్రోడ్డు ద్వారా పైకి వెళ్ళడానికి భక్తుల సౌకర్యం కోసం భారీకేడ్లు, షామియానాలు, తాగునీరు ఏర్పాటు చేశారు. స్వామి దర్శనం కోసం గంటల తరబడి క్యూలో భక్తులు నిలబడ్డారు . వేద పండితులు, అర్చకులు స్వామి వారికి అభిషేకాలు,



వ్ర ష్పా ల ం క ర ణ, మహాహారతీ, హెూమాలు నిర్వహించారు. దీంతో గూడెం గుట్ట భ క్త జ న స ంద్రో హ ంగా మారింది. ఆలయం ప్రాంగణంలో రావి చెట్టు వద్ద కార్తీక దీపాలను వె లి గి ం చా ర ు. 1314మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించరు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా అలా చిన్నది కార్బస్ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్త్ నిర్వహించారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక.



**లక్షెట్టిపేట, నవంబర్ 5(ప్రజాజ్యోతి):** ఈ నెల 3న ఆదిలాబాద్ లో నిర్వహించిన జోనల్ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో హనీషా అనే లక్షెట్టిపేట గురుకుల విద్యార్థిని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి బుధవారం సాయంత్రం తెలిపారు. అండర్ 17 విభాగంలో ఈ నెల 7 నుంచి 9 వరకు మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థిని పాల్గొంటున్నట్టు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్పూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

- ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**కాగజ్ నగర్ రూరల్,నవంబర్ 05(ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా




పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్పూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్,నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న" పెన్షన్ "జీవన్ ప్రమాణ పోర్టల్

- అరిఘోస పడుతున్న సింగరేణి పెన్షన్ దారులు
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ.

**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ప్రతి ఏడాది నవంబర్ మాసం లో పంపించే డిజిటల్ లైవ్ సర్టిఫికేట్ ను సంబంధిత జీవన్ ప్రమాణ పోర్టల్ ద్వారా పంపిదామంటే ఆ పోర్టల్ ఓపెన్ కాక మొరాయి స్తుండటంతో వేలాది మంది సింగరేణి పెన్షన్ దారులు అవస్థలు అప్తుతు, అసహనానికి గురి అవుతున్నారు . ఈ జీవన్ ప్రమాణ పోర్టల్ సేవలు నవంబర్,1 నుంచి ప్రారంబం అయ్యాయి .నవంబర్ మాసం వచ్చిందంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, రంగ సంస్థల రిటైర్డ్ ఉద్యోగులందరు తమ పెన్షన్ స్వీకరించేందుకు తాము జీవించి ఉన్నామని తెలియ జేయడానికి పెన్షన్ చెల్లించే సంస్థలకు ఒక దరఖాస్తు నింపి బ్యాంక్ లో ఇచ్చేవారు. నేడు డిజిటల్ రూపంలో జీవన్ ప్రమాణ పోర్టల్ లో బయో మెట్రిక్(వేలి ముద్రలు), ఫేస్ అతేంటికేషన్(ముఖ గుర్తింపు) ద్వారా ఇంటర్ నెట్ కేంద్రాల్లో, మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పిస్తున్నారు. కానీ జీవన్ ప్రమాణ పోర్టల్ లో రిటైర్డ్ ఉద్యోగులందరు ఒకే సారి వారి పెన్షన్ వివరాలు తెలపడంతో రద్దీ ఏర్పడి పోర్టల్ పనిచేయక పోవడం, ఇంటర్ నెట్ వేగవంతంగా లేక పోవడంతో ఇంటర్నెట్ కేంద్రాల్లో. పెన్షనదారులు పడిగాపులు కాస్తూ ఇబ్బంది పడుతున్నారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగి కోల్ పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఆర్గనైజేషన్ వారికి మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు తనతో పాటు వారి జీవిత



భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే ,సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకున్న కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందవచ్చు. గత నాలుగు రోజులు నుంచి జీవన్ ప్రమాన్ పోర్టల్ నెమ్మదిగా పని చేయడం వలన రిటైర్ ఉద్యోగులు సమర్పించిన లైఫ్ సర్టిఫికెట్లు డౌన్ లోడ్ కాక పోవడంతో ఆందోళన చెందుతున్నారు.

**మొరాయిస్తున్న జీవన్ ప్రమాణ పోర్టల్ ఫ్రీక్వెన్సివిని పెంచాలి.**

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కాగా ఈ విషయం మీద సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ బుధవారం మాట్లాడుతూ, సింగరేణిలో సుదీర్ఘ కాలం పనిచేసి పదవి విరమణ పొందిన 65 నుంచి 90 వయస్సు ఉన్న వయో వృద్దులైన పెన్షన్ దారులు తమకు నెల వారి బొగ్గు పెన్షన్ పొందాలంటే ప్రతి ఏడాది నవంబర్ మాసం లో డిజిటల్ లైవ్ సర్టిఫికేట్ ను సంబంధిత జీవన్ ప్రమాణ పోర్టల్ ద్వారా పంపిస్తేనే వారికి రేగ్యులర్ గా పెన్షన్ వారి ఖాలో పడి ముసలోడు ,ముసలి దంపతులు తమ బ్రతుకలను వెల్లాదీస్తారని తెలిపారు . ఈ నెలలో ప్రారంభం అయిన మొదటి రోజు నుంచి మొరాయిస్తున్న ఈ జీవన్ ప్రమాణ పోర్టల్ ను సరిగా పని చేసెల సంబధిత సింగరేణి , సిఎంపిఎఫ్ అధికారులు ఈ సమస్యను అధిగ మించేందుకు దృష్టి సారించాలని కోరారు .



# ప్రధాన రహదారి పై సొరంగం (గుంతలు)ప్రజలలో ఆవేదన

**ఆసిఫాబాద్ నవంబర్ 05 ప్రజా జ్యోతి:** కేరమెరి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కొఠారి నుండి గోయగూవ్ వరకు ఉన్న రోడ్డులో సొరంగం (గుంతలు) చాలా పెద్దగా ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు సంచరిస్తుండటంతో, ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజలు చెబుతున్నట్లుగా, రోడ్డు మరమ్మతుల కోసం ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. రహదారి పరిస్థితి దారుణంగా ఉండటంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని పూడ్చి, సాధారణ రాకపోకలకు అనుకూలంగా మార్పులు చేయాలని కోరుతున్నారు.

# శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**తాండూర్: నవంబర్ 05 (ప్రజాజ్యోతి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా తంగళ్ళపల్లి గ్రామంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో బుధవారం రోజున దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు గణేష్ శర్మ, శ్రీనివాస్ శర్మ ల వేద చరణాల మధ్య 28 జంటలు పూజల్లో పాల్గొన్నారు. మాదారం దేవాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.



# చేవెళ్ల ప్రమాదం పాఠం కావాలి- సిపిఎం

**అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రమాదం జరగకముందే మేలుకోవాలి**



**ఆసిఫాబాద్ నవంబర్ 05 ప్రజా జ్యోతి:** చేవెళ్లలో ఇటీవల చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరం అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని అనేక మండలాలు, గ్రామాల్లో ఆర్ %డ% బి, పంచాయతీ రాజ్ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ సరైన రహదారులు లేవని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ తెలిపారు. కొండ ప్రాంతాల్లో ప్రజలు వాగులు దాటి ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సి వస్తోందని, ఏ క్షణమైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే సిపిఎం పార్టీ జిల్లా కేంద్రంలో అధికారులను కలిసి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరినా, ఇప్పటివరకు అధికారులు పట్టించుకోలేదని దినకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రేపు ఏదైనా ప్రాణనష్టం జరిగితే దానికి అధికారులు బాధ్యత వహించాలి అని ఆయన హెచ్చరిస్తూ, ఇప్పటికైనా మేల్కొని రోడ్లపై ఏర్పడిన గుంతలను తక్షణమే మరమ్మతు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

# నేడు మంచిర్యాల జిల్లాలో స్థాయి యువజన మరియు శాస్త్ర మేళా %- 2025

**జి. హనుమంత్ రెడ్డి, మంచిర్యాల జిల్లా యువజన , క్రీడల అధికారి**

**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వ యువజన సేవల డైరెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా అలాగే జిల్లా కలెక్టర్ మంచిర్యాల అనుమతితో, రాష్ట్ర స్థాయి యువజన , క్రీడా మేళా ఎంపిక ప్రక్రియలో భాగంగా మంచిర్యాల జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం జిల్లా స్థాయి యువజన మరియు శాస్త్ర మేళా - 2025ను నేడు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా యువజన , క్రీడల అధికారి జి. హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .నేటి ఉదయం 9 గంటలకు పట్టణం లోని మైనారిటీల ఫంక్షన్ హాల్‌లో ఈ జిల్లా స్థాయి యువజన , శాస్త్ర మేళా %- % 2025 జరుగుతుందని తెలిపారు ఇందులో జానపద నృత్యం, జానపద పాటలు, కథా రచన, చిత్రలేఖనం, ప్రకటన, కవిత్వం మరియు ఆవిష్కరణ ట్రాక్ (సైన్స్ మేళా) పోటీల ద్వారా యువతలో సృజనాత్మకత, ఆవిష్కరణ మరియు సాంస్కృతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించడం ఈ ఉత్సవ లక్ష్యం అని అన్నారు .ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని జిల్లా యువత ప్రతిభను విస్తృత ప్రేక్షకులకు ప్రోత్సహించడానికి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు .

# శివాలయం భక్తజన సందోహం

**ఆలయాలలో కార్తిక శోభ..... పోటెత్తిన భక్తజనం.....**



**వాంకిడి ,నవంబర్ 05(ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని వివిధ ఆలయాలల లో ఉదయం నాలుగు గంటల నుండి ఆలయాలకు చేరి కాగడ హారతి చేసి, చిక్లీ నదిలో దీప దానం చేసే, గంగమాతకు హారతి చేసే, ఆలయంలో అభిషేకాలు గావించి, అర్చకులకు కార్తీక పౌర్ణమి సందర్భంగా దీప దానం చేశారు, ఏ ఆలయం చూసిన భక్తులతో కిటకిటలాడింది, మండల కేంద్రంలోని శివ కేశవా ఆలయంలో ఉదయం 11 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది జంటలు పాల్గొని వ్రతాన్ని నిర్వహించారు, సాయంత్రం పౌర్ణమి సందర్భంగా దేవ దీపావళి, దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదె ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, అర్చకులు మనోజ్ పాండే, తిరి కోవెల రాములు, వెంకటేశ్వర్లు, విభూతి శివశంకర్, ఏకవీల్వం జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమితో కిటకిటలాడిన దేవాలయాలు

**కుటుంభ సమేతంగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆలయ పండితులకు అన్ని ధాన్యాలతో దానం చేసిన మహిళలు**



**మంచిర్యాల ,5,నవంబర్ (ప్రజాజ్యోతి ):** కార్తీక పౌర్ణమి సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని దేవాలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని విశ్వనాథ ఆలయం, శ్రీమన్నారాయణ ఆలయం, వీరాంజనేయ ఆలయం, శ్రీ కనకదుర్గ ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి తిది ప్రభావం బుధవారం 6:48 నిమిషాల వరకు మాత్రమే ఉంటుందని పండితులు చెప్పడంతో ఉదయం 4: 52 నిమిషాల నుంచి 5.30 గంటల మధ్య మంచిర్యాల పట్టణంలోని గోదావరి నదిలో పుణ్య స్ధానాలు ఆచరించి దేవాలయాలకు వెళ్లి దీపారాధన చేశారు.మంచిర్యాల పట్టాన ప్రజలే కాకుండా , మహారాష్ట్ర , చుట్టూ ప్రక్కల ప్రాంతాలను నుచి భారీగా తలి వచ్చి గోదావరి నది లో పుణ్య స్నానాలు చేశారు . అలాగే ఇళ్లల్లో కూడా తులసి మాత ముందు ఉసిరికాయ దీపాలు, ఇతర దూది దీపాలు వెలిగించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. మహిళలు ఉసిరికాయ దీపాలు , ఇతర దీపాలతోపాటు బియ్యము, కందిపప్పు, మినపప్పు కందిపప్పు, శనగపప్పు, పల్లీలు ,నువ్వులు, చక్కెర అన్ని ధాన్యాలు తదితర అన్ని కలిపి ఆలయాల్లో ఆలయ పండితులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు కార్తిక కార్తీక పౌర్ణమి పూజలు చేసి దీర్ఘసుమంగళీభవ, అష్ట ఐశ్వర్యాలు ప్రాప్తిరస్తు, ఉత్తర పౌత్రాభి వృద్ధి రస్తు మనోవాంఛ పల సిద్ధిరస్తు అని మహిళలను దీవించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు కార్తీక మాసం గురించి కొన్ని విషయాలను పూజలు చేస్తూ తెలిపారు . కార్తీక మాసం అటే సంపద , ఐశ్వర్య, శాంతి మీ సొంతం అని ,కార్తీక మాస శుక్ల ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశి అని పిలుస్తారన్నారు పౌరాణికంగా నేడు అత్యంత పవిత్రమైనది శ్రీమన్నారాయణ క్షీరసాగరంలో యోగనిధుల నుంచి మేల్కొని లక్ష్మీదేవిని కలిశాడని అనే పండితులు చెబుతున్నారు లక్ష్మీనారాయణ కళ్యాణం జరిగిందమ్మారు . నేడు తులసి మాతను పూజించాలి తులసి సాలి గ్రామం వివాహం జరిగిందని పురాణాల్లో చెబుతున్నాయని, తులసి భక్తిని సాలిగ్రామం పరమాత్మ అని సూచిస్తూ ఈ కలయిక భక్తి బలవంతుల ఏకాత్వానికి చిహ్నంగా భావిస్తారన్నారు . పూజ చేయాల్సిన విధానం ఏమిటంటే ,క్షీరాబ్ది ద్వాదశి రోజున సాయంత్రం ఇంట్లోనే తులసి కోటను శుభ్రపరిచి అలంకరించి దీపాలంకరణ చేయాలన్నారు . సాయంత్రం దేవాలయాల్లో దీపాలు గురించి కుటుంబమంతా కలిసి భజనలు హరికృష్ణ చేయాలని, ఇలా చేస్తే ఆ గృహం ఐశ్వర్యవంతుడు అని విశ్వాసం అని అన్నారు . కార్తీక పౌర్ణమి ఉసిరి దీపం ప్రాముఖ్యత విశిష్టత, మొదట ఎవరు వెలిగించారో అనే విషయాలను కూడా వివరించారు . కార్తీకమాసం ఉసిరికాయ ఉసిరి దీపం వెలిగింది నీటిలో బతుకుతారు అసలు ఉసిరి గుండ్రంగా ఉంటుంది దానిలో దీపం ఎలా పెట్టాలి ఎలా వెలిగించాలి ఉసిరికాయ దీపం వల్ల కలిగే లాభాలు ఏమిటి ఉసిరితో దీపం వెలిగించడం వల్ల ఎవరు ప్రారంభించారు దీనివల్ల కలిగే ప్రయోజనాలు లాంటి పండితులు పురాణాలు ఏం చెబుతున్నారో మొదలగు విషయాలను తెలిపారు .పౌర్ణమి రోజున ఉసిరి దీపం వెలిగించడం వల్ల గొప్ప ప్రయోజనాలు చేయగలుగుతాయని పండితులు చెబుతున్నారు. కార్తీక మాసంలో ఉసిరి దీపాలకు ఒక ప్రత్యేకత ఉంది. ఉసిరి చెట్టు కింద కూర్చుని భోజనం చేయడం మంచిదని అందరికీ తెలుసు కానీ ఉసిరికాయతో పాటు దీపాలు పెరిగితే సకల శుభాలు కలుగుతాయని నవగ్రహ దోషాలు పరిహారం అవుతాయని జ్యోతిష్య పండితులు తెలిపారు .

# కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ





బీసీ జేఏసీ చైర్మన్ రూపునార్ రమేష్

**ఆసిఫాబాద్ నవంబర్ 05 ప్రజా జ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎల్లారం గ్రామస్థులు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో ఆసిఫాబాద్ కేశ్లాపూర్ అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి పాదయాత్రగా వచ్చి దేవనామస్మరణలతో భజన, కీర్తనలతో కార్తీక పుణ్య స్నానాలు ఆచరించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ హాజరై భక్తులను ఆశీర్వదించారు. అలాగే ఆసిఫాబాద్ పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పలువురు ప్రసంగిస్తూ, రూపునార్ రమేష్ గత దశాబ్ద కాలంగా ప్రతి కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. సామాజిక సేవలోనూ ఆయన ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, ఆలయ కమిటీ సభ్యులు గుండా వెంకన్న, ధర్మపురి వెంకటేశ్వర్లు, వివేక్, దక్షిణమూర్తి, వనం మధుకర్, బాపు గౌడ్, దూడల అశోక్, పొన్నాల నారాయణ, లాహు కుమార్, పఠ్రె యాదగిరి, దుర్గం దినకర్, గోడిసేల కార్తీక్, రవికాంత్, సిరికొండ సాయి కృష్ణ, సోనాజీ, హనుమంత్, శెండే సోమా తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ ఫర్ నోట కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించిన , గొర్లపల్లి సురేష్, సూరన్న




**చింతల మానేపల్లి:నవంబర్ 06,(ప్రజాజ్యోతి):** స్వతంత్ర భారతదేశంలో పార్టీలు గెలుస్తున్నాయి,కానీ ప్రజలు గెలవడం లేదు. నాయకత్వపు లక్షణాలు లేని చరాజకీయ నాయకులు అసెంబ్లీలో పార్లమెంటులో వెళ్తున్నారు. డబ్బుతో గెలిచిన నాయకులు సమాజంలో ఉన్న అవినీతిపై యుద్ధం చెయ్యగలరా ? ఓటుకు నోటును ప్రోత్సహించే నాయకులు సమాజాన్ని మార్చగలరా ? నాయకుల ప్రచారం పదవులకోసం మాత్రమే కానీ సమాజాన్ని మార్చాలనే ఉద్దేశం వారికి ఏమాత్రం లేదు. ఒకవైపు అవినీతి చేస్తున్న నాయకులు మరోవైపు రాజకీయ నాయకుల అవినీతిని చూస్తూ నోరుమూసుకుని గమ్మున ఉన్న ప్రజలు ఇంకొక వైపు కనీసం ఓటువేయడానికి కూడా సమయం కేటాయించనీ జనాలు ఓటు అడిగేవాడు, దొంగ ఓటు వేసేవాడు, ఇద్దరు దొంగలే అన్నట్టే ఉంది. సమాజం తనవల్ల మారదు అని, నాయకుడికి తెలుసు సమాజాన్ని మార్చలేడు అని ఓటర్లకు తెలుసు అయిన ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాజకీయ నాయకుడు రావడం దండం పెట్టడం, గెలిస్తే ఏదో చేస్తాను అని చెప్పడం, దానిని ఓటర్లు నమ్మడం నమ్మి మోసపోవడం, తీర పార్టీలు మారడం అనేది వ్యసనంలా నేటి యువతలో అంటుకు పోయింది. కాబట్టి ఓటర్లకు నోట గురించి తెలుసుకోవాలి. ఎవరు నచ్చకపోతే నోటకైన వెయ్యండి, కానీ ఇంట్లో కూర్చొని ఓటును దుర్వినియోగం వేయకండి రాజకీయ నాయకులు ఎందుకు నచ్చడం లేదో... రాజకీయ నాయకుల విధానం భారతదేశంలో ఎలా ఉందో నోటితో చెప్పకున్నా కానీ ఓటుతో చెప్పుకోవచ్చు. అందుకే నోటను పొందుపరిచారు. దేశం గురించి కావచ్చు, దేశ రాజకీయాల గురించి బహిరంగంగా చర్చిస్తే దుమ్మెత్తిపోస్తారు. అదే ఓటు ద్వార తెలియజేస్తే చట్టసభల్లో ఓటు మీద నోట మీద చర్చ జరుగుతుంది. కొందరికి కొన్ని సందేహాలు ఉంటాయి.... నోటకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుంది, కదా వెయ్యడం ఎందుకు అని ప్రశ్నలు రావచ్చు... బరిలో మూడు బలమైన పార్టీలు ఉన్నప్పుడు గెలిచేది ఒక్కరని మనకు తెలిసినప్పటికీ కూడా మనం ఓటు వేస్తాము. ఓడిపోయినా పార్టీలకు మనం వేసిన ఓటు వృధా పోయినట్ల మరి ప్రశ్నకు ప్రశ్నే సమాధానం.. నోటకు జనాలు ఎక్కువగా ఓట్లు వేస్తే దేశం మొత్తం చర్చనీయంగా మారుతుంది. నోటకు ఓటు వేసేవారికి రాజకీయ నాయకులు ఎవరు నచ్చడం లేదా ?ఎందుకు నచ్చడం లేదు ? చాలామంది నిలబడినప్పటికీ నచ్చకపోవడానికి గల కారణాలు ఏంటి ? అనే చర్చ ప్రారంభం అవుతుంది. ఓడిపోయినా పార్టీలు ఓడిపోయిన నాయకులు ఓటమికి గల కారణాలు ఏమిటో అని దీర్ఘలోచనలో పడిపోయి నిజాలు తెలుసుకుంటారు.

# వాంకిడిలో అక్రమ పట్టా వెలుగులోకి





**చింతలమానేపల్లి ప్రజాజ్యోతి నవంబర్ 05:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 05: వాంకిడి మండల ఖమనా గ్రామానికి లోబడే విమల తన మూడు ఎకరాల భూమి కబ్జాకు గురైందని వాపోయింది. ఎమ్మార్వో కవిత వేరే వారికి అక్రమంగా పట్టచేశారని ఆరోపించింది.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధితురాలు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని తహసీల్దార్ కవితను నిలదీసింది బాధితురాలు బాధితులకు మద్దతుగా తాజమాజి ఎంపిటిసి ప్రవీణ్, మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్,మాజీ సర్పంచ్ తుకారం మద్దతుగా నిలిచారు. బాధితులు గోడును వెళ్లబోసుకున్నారు. మూడు ఎకరాల భూమిని అక్రమంగా తెలియకుండా వేరే వారికి పట్టా చేసి ఇచ్చారని ఆరోపించారు. ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక తహసీల్దార్ కవితను వివరణ కోరగా నన్ను ఎవరేమి చేయలేరు ఎవరు చేసే పని వారు చేస్తారని ఆమె పొంతలేని సమాధానాలు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమంగా పట్టా చేసిన ఎమ్మార్వోని సస్పెండ్ చేయాలని తాజమాజి ఎంపీటీసీ ప్రవీణ్ అన్నారు. అన్యాయాన్ని ఖండించారు. ఇది అమాయకుల కడుపు మీద మన్ను గొట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన ఎమ్మార్వో మధుకర్ తాను తప్పు చేశానని తెలిపరన్నారు.తర్వాత ఇద్దరు ముగ్గురు ఎమ్మార్వోలు వచ్చిన తగిన న్యాయం చేయలేదని తెలిపారు. కలెక్టర్ కి గ్రీవిన్స్ లో దరఖాస్తు పెట్టుకుని ప్రస్తుతం ఇప్పుడున్న ఎమ్మార్వో కవితకు ఇచ్చామని అన్నారు. అనుమానం వచ్చి భూ భారతి లో చూడగా బాధిత విమల భూమి కబ్జాకు గురైందని ఆరోపించారు.తక్షణమే ఈ ఏమ్మార్వోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కాగ బాధిత మహిళ విమల కన్నీరుమున్నీరుగా విలపించారు. ఉన్న భూమిని లాగేసు కున్నారని గుండెలు బాదుకున్నారు. అక్కడే మీడియా వ్యక్తులు సైతం బాధిత విమల బాధ పడిన సన్నివేశం పలువురిని, స్థానికులను కలచివేసింది.న్యాయం చేయాలని తన భూమిని తనకు పట్టా కావాలని వేడుకున్నారు. కన్నీటి పర్యంతం అయ్యారు. బాధితులు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లింపులు జరిగినట్లు ఆరోపించారు.వాంకిడి లో చాలా వరకు బాధితులు వెలుగులోకి రావాల్సి ఉందని ఈ సంఘటన తర్వాత మరికొందరు బాధితులు నివ్వెర బోతున్నారు. మరిన్ని వివరాలు శీర్షిక రెండోబాగంలో పూర్తిగా తెలియాల్సి ఉంది.తనకు కుమార్తె ఒక్కతే అని కొడుకులు లేరని బాధిత విమల అన్నారు. సంవత్సరం క్రితం భర్త పెంటు కాలం చలించరన్నారు. ఇదే అదునుగా చూసిన అక్రమ దారులు ఉన్న మూడు ఎకరాల భూమిని కబ్జా చేసుకుని పట్టా చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయం జరగకపోతే తనకు చావే శరణ్యం అని అధికారులు న్యాయం చేయాలని కోరారు.



# సిర్పూర్(టి)అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భగవాన్ బుద్ధదమ్మ గ్రంథ పఠన పరిత్రాన్ వర్షవాస్ పూజ

### అంబేద్కర్ భవనంలో బుద్ధుని విహార్ నిర్మాణానికి బంతే భరద్వాజ్, బంతే రాహుల్ భూమి పూజ

**సిర్పూర్(టి) నవంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం లో ఆషాడ పౌర్ణమి నుండి అశ్విని పౌర్ణమివరకు మూడునెలలపాటు నిర్వహించిన భగవాన్ బుద్ధుని ధర్మమును అనుసరించి వర్షవాస్ ముగింపు కార్యక్రమం పురస్కరిం చుకొని బంతే భరద్వాజ్,బంతే రాహుల్ లలతో వర్షావస్ సమస్తి పూజ కార్యక్రమంలో భగవాన్ బుద్ధ దమ్మ పఠన పారిత్రన్ గావిం చారు. వర్షావాస్ ముగింపు కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం భగవాన్ బుద్ధుని విహార్(గుడి) నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాగ్రాడే రాజు,తాక్ సండే, దేవిదాస్ దుర్గం విక్రమ్, దుర్గం తులసిరామ్, దుర్గం తిరుపతి, సోగాల రమేష్, సురేష్, శివరాం, దుర్గం జనార్ధన్ కవి గాయక్ బాబాసాగర్, కొండగూర్లే హిరామన్, ఫులాలే నామ్ దేవ్, దుర్గం రాజారాం జిల్లా ఉపాధ్యక్షులు సిఏఎఫ్, రా%శీ%టంకి ఆనందరావు, డో%శీ%గ్రే ప్రవీణ్ సామాజిక కార్యకర్త, డోంగ్రి సంతోష్, అక్కేపల్లి నాందేవ్,మాతా రమాబాయి మహిళా మండలి కాగజ్నగర్, వివిధ గ్రామాల నుండి బౌద్ధ ఉపాసక్, ఉపాసికలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమని విజయవంతం చేశారు.

# సిర్పూర్(టి)ఎమ్మెల్యేపాల్వాయి హరీష్ రావు1,1,111/ రూపాయల విరాళంఅందజేత

**సిర్పూర్(టి) నవంబర్ 5, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని పారిగాం గ్రామంలో ఉన్న పోచమ్మ ఆలయానికి సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరిబాబు 1,1,111 (అక్షరాల లక్ష వెయ్యి నూట పద కొండు రూపాయల) విరాళాన్ని బిజెపి పార్టీ సిర్పూర్(టి)మండల అధ్యక్షురాలుచన్నాపూరి లావణ్య మాజీ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో అందజేశారు.



## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఘనంగ కార్తీక పౌర్ణమి దీపోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, నవంబర్ 5 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో బుధవారం రోజున కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో జ్వాలాతోరణం, పల్లకి సేవ లను నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో వచ్చి కార్తీక పౌర్ణమి దీపోత్సవాలను వెలిగించి, అభిషేకాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు కొండపర్తి ప్రహ్లాదశర్మ కార్తీక పౌర్ణమి విశిష్టతను భక్తులకు తెలుపుతు కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి చాలా పవిత్రమైనదని, ఇది అత్యంత మహిమానితమైనదని ఈ మాసంలో ప్రతీ దినము పవిత్రమైనదని అన్నారు. పౌర్ణమి రోజున దీపారాధనకు విశేష ప్రాముఖ్యత ఉందని తెలిపారు. శివ, విష్ణు దేవాలయాలలో రెండింట దీపాలు వెలిగిస్తారని, తులసి కోట దగ్గర దేవుడు సన్నిధిలో ప్రమిదల్లో ఉసిరికాయలపై బియ్యం పిండితో చేసిన ప్రమిదల్లో దీపాలను వెలిగించాలని అన్నారు. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి చెరువులో నదుల వంటి జల వనరుల్లో విడిచిపెడతారని అన్నారు. ఈ కార్తీక దీపాల వెలుగుల నుంచి వచ్చే వాయువుల వల్ల వాతావరణం లోని కాలుష్యం తగ్గిపోయి వాతావరణం శుద్ధి అయి మంచి ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. అలాగే



కార్తీక పౌర్ణమి అనగా శివ పరమాత్ముని శృతి చేసి సంపూర్ణ స్థితిని పొందడం, జ్వాలాతోరణం ఘట్టంలో మూడుసార్లు పార్వతి పరమేశ్వరుల చుట్టూ తిరిగి కాలిన గడ్డి తోరణాలను ఇంటికి తీసుకెల్లి భద్రపరచుకోవడం, కార్తీక పౌర్ణమి రోజున ఉపవాసం ఉండి విష్ణుని పూజించడం మంచిదని సాయంత్రం ఉసిరికాయలో ఆవు నెయ్యి పోసి దీపాలు వెలిగించడం వలన శుభాలు కలుగుతాయని అన్నారు. లక్ష్మీదేవికి ఉసిరికాయ అంటే చాలా ప్రీతి. ఇలా చేయడంహతో ధన లాభం, సౌభాగ్యం దక్కుతాయని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఖానాపూర్ (పెంబి )నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):** పెంబి మండలములోని పోచమపల్లి గ్రామానికి చెందిన మేగవత్ వినోద్ అనే వ్యక్తి ఎండు గంజాయి ని ద్విచక్ర వాహనం పై రవాణా చేస్తుండగా పట్టుకున్నట్టు నిర్మల్ ఎక్సజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపారు. ఆదిలాబాద్ నుంచి నిర్మల్ తీసుకెళ్తుండగా నిర్మల్ పట్టణం లోని కొండాపూర్ బ్రిడ్జ్ వద్ద మేగవత్ వినోద్ అనే వ్యక్తిని పట్టుకున్నట్టు తెలిపారు. 1.710 కిలోల ఎండు గంజాయి, ద్విచక్ర వాహనం, చరవాణి స్వాధీనం చేసుకున్నాం అన్నారు. వినోద్ ని మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్టు తెలిపారు. ఈ దాడులలో నిర్మల్ ఎక్సజ్ సబ్ ఇన్స్పెక్టర్ అభిషేకర్, వసంతరావు, సిబ్బంది వెంకటేష్, హరీష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపాలిటీ లో మహి ళా శక్తి కాంటీన్ల రహస్యం ఏం టి.... ?

**కాంగ్రెస్ నాయకుల పెత్తనమే నా ...**

**అధికార పార్టీ అనుచరుడిపై అనుమానాలు ..!**

**బలి పీఠం పై జిల్లా అధికారి**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా తీసుకొని ప్రారం భించిన మహిళా శక్తి కార్యక్ర మం స్థానిక కాంగ్రెస్ నాయకుల పుణ్యమా అని అప్రతిష్ట పాల వుతోంది. పేద మహిళలకు జీ వనోపాధి కోసం ఇవ్వాల్సిన మహిళా శక్తి క్యాంటీన్లు నాయ కుల పుణ్యామా అని వారి అ నుచర గానానికి దక్కుతున్నా యనే అపవాదు మూట గట్టు కుంటున్నారు. క్యాంటీన్లు ప్రా రంభ సమయం ఫలానా సం ఘాలకి కేటాయించాలని అను మతి పత్రాలు ఇవ్వాల్సి ఉండ గా ఆ నాయకుడి పెత్తనంతో ఎ లాంటి అనుమతులు లేకుండా నే ప్రారంభోత్సవాలు చేసి వ్య వహారం అంత నడిపి స్తున్నా రు. ఈ వ్యవహారంలో జోక్యం చేయడానికి ప్రయత్నించినా అ ధికారిని బెదిరింపులకు గురి చే సినట్టు సమాచారం. నిర్మల్ లో ముఖ్య నాయకుడికి అనుచ రుడిగా ఉన్నా అతను తన చె ల్లి వరస అయినా ఒక ఆమెకి క్యాంటీన్ కేటాయించాలని ఒ త్తిడి తెచ్చారని, ఒత్తిడికి తలొ గ్గిన ఆ అధికారి మీ ఇష్టం ఉన్న ట్టు చేసుకోండని పక్కకు తప్పు కున్నట్టు సమాచారం. ఎలాంటి అనుమతి లేకుండా నిర్మల్ ప ట్టణంలో ఏరియా ఆసుపత్రిలో ఏకంగా షెడ్డు నిర్మాణం చేపట్టా రు. అధికార దర్పం ముందు అధికారులు చేతులు ముడు చుకుని కూర్చునే పరిస్థితి తీ సుకొచ్చారు. ఇప్పటి వరకు వ్య వహారం బాగానే జరిగినా అస లు కథ అక్కడే మొదలైంది. ఆ నాయకుడి చెల్లెలు తన సన్ని హితులను భాగస్వాములు చే సుకొని క్యాంటీన్ నిర్వహణ చే పట్టారు. కొంతకాలం బాగానే ఉత్సాహంగా సాగిన వారి భా గస్వాముల మధ్య పొరపచ్చాలు రావడంతో అందులో నుండి ఓ భాగస్వామిని తప్పించాలని భావించి మరో ఇద్దరు మ హిళలు ప్రయత్నించారు. దీంతో ఆమె జిల్లా అధికారులను సంప్రదించగా మీరు భాగస్వా ములుగా ఉంది నడిపించుకుం టున్నారు. పరిష్కారం కూడా మిరే చేసుకోవాలని సూచించ డంతో వారి భాగస్వాములు క లిసి మరో పార్టీకి చెందిన ఓ నాయకుడి వద్ద పంచాయతీ పెట్టుకున్నట్టు సమాచారం. ఆ పంచాయతీ ప్రకారం వారి భాగ స్వాముల్లో ఒకరైన ఎస్సి మహి ళను తొలగించేందుకు ప్రణాళి క ప్రకారం నడిపించారు. అక్క డ భాగస్వామిగా ఉన్న ఎస్సి మహిళకు ప్రతి నెలా 8 వేలరూ పాయలు గుడ్ విల్ కిందా చె ల్లించాలని ఓ బాండ్ పేపర్ రా సుకొని ఆమెని కాంటెం నుండి తప్పించారు. ఇలా రెండు,మూ డు నెలలు గడిచే సరికి వారి భాగస్వామి అయినా ఎస్సి మ హిళా డబ్బుల కోసం క్యాంటీన్ కి వెళ్లడం తో రచ్చ తారా స్థా యికి చేరింది. అప్పుడు ఆ ఇరువర్గాల భాగస్వాములు పడి న గొడవతో కొద్దీ రోజుల పాటు క్యాంటీన్ మూసివేసినట్టు స మాచారం. దీంతో ఆ ఎస్సి మహిళా తనను కులం పేరుతో దూషించిందని పట్టన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం తో కాంటీన్ లో మా వస్తువులు పాడు చేసిందంటూ వీరు పై ఎ త్తు వేశారు. ఇక ఈ విషయం ఆ నాయకుడికి చేరడం తో ఆ యన మధ్య వర్తిత్వం చేసిస మస్యను పరిష్కరించేందుకు ప్రయ త్నించినట్లు తెలిసింది.ఆ నాయకుడి మధ్యవర్తిత్వం పని చే యనందున మెప్మాలో పని చేస్తున్న ఓ అధికారి పై మీరు ఫి ర్యాదు చేయాలని సూచించి వారిని రెచ్చగొట్టినట్టు సమాచా రం. ఎలా చేస్తే బాగుంటుంది ఎలాగైతే ఆయన ని ఇరికించా లని ప్రయత్నించిన వారికి లైం గిక వేధింపులు , డబ్బులు డి మాండ్ చేస్తున్నారు అంటూ ఆరోపణలు పెట్టి మరో మహిళా సహాకారంతో రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంలో రాష్ట్ర స్థాయి అధికారులు, స్థా నిక అదనపు కలెక్టర్ విచా రణ చేపట్టారు. విచారణ జరిగి 3నెలలు గడిచిన నివేదికలు సమర్పించని కారణంగా ఈ మహిళలు, ఆ కాంగ్రెస్ నాయ కుడి మద్దతుతో రాష్ట్ర స్థాయి లో ఒత్తిడి తీసుకువచ్చి నిర్మల్ జిల్లా నుండి ఆ అధికారిని స రెండర్ చేయించారు. అసలు కాంటీన్ విషయం లో ఎలాంటి సంబంధం లేని ఆయనపై ఆరో పణలు చేసి వారికి అడ్డు తొల గించుకున్నారని ప్రజలు అను కుంటున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర

**ఖానాపూర్ నవంబర్ 5( ప్రజా జ్యోతి) :** భక్తాద్రతే నాలుగు శతాబ్దాల కాలం క్రితం నిర్మించిన నిర్మల్ జిల్లా పవిత్ర ఉత్తర వాహిని ఖానాపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా బుధవారం ఉదయం భక్తులు దీపారాధన గావించారు. అనంతరం ఆలయ అర్చకులు చక్రపాణి నరసింహామూర్తి ఆధ్వర్యంలో సుదర్శన యాగము నిర్వహించారు. హవన బలిహరణం నిర్వహించారు. సాయంత్రం రథయాగం,రథ బలి కార్యక్రమం వైభవంగా చేశారు. ధ్వజ స్తంభం మీదుగా ఆకాశదీపం వెలిగించారు. బుధవారం సాయంత్రం స్వామివారి లడ్డు లక్కీ డ్రా తో పాటు అర్థ రాత్రి రథోత్సవం పురవీధుల గుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, కోశాధికారి ఉషకోల సుధాకర్,సభ్యులు తుమ్మనపెల్లి లక్ష్మణ్,లింగాల రాము, రాం చిన్న చిన్న భీమన్న, వెన్నం అంజయ్య,లింగాల లక్ష్మణ్,నడిమెట్ల రమేష్,సాంబారు ఎల్లప్ప,నడిమెట్ల సురేష్, రాజేశ్,ఎలిగేటి తిరుపతి,చైతన్య,ఉప్పులంచి నరేష్,షికారి శంకర్,రవి, రాజేశ్,రాజు లతోపాటు భక్తులు పాల్గొన్నారు



# బజార్ హత్నూర్ ఇంటింటింటా తులసి పూజ.



**బజార్ హత్నూర్, నవంబర్, 6(ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్ మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం రోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటింటా తులసి పూజలు చేసి మంగళహారతులు పట్టారు. ఈపండుగ రోజు ఉదయం పూటనే ప్రజలు ఇళ్లను శు భ్రం చేసి దర్వాజాల కు మామిడి ఆకుల తోరణాలు , బంతి పూలతో మాలలు కట్టి వాకిళ్ల ముందర చక్కని ముగ్గులు వేశారు. జొన్న కర్రలు, ఉసిరి కాయలు, కొమ్మ లని తీసుకొని వచ్చి ఇంటి ముందర ఉన్నారు తులసి మాతను అలంకరణ చేశారు. తులసి పూజలు భక్తి శ్రద్ధలతో చేశారు. ఇంటిలోపల కొంత మంది వారి పెద్దల పేరుతో పీఠం తయారు చేసి కొత్త బట్టలు ఎక్కిస్తారు.ఈ రకంగా పూర్వీకులను గుర్తుకు తెచ్చుకొని వారి ఆశీస్సులు పొందుతారు. కార్తీక దీపాలు వెలిగిస్తారు. పిండి వంటలు చేసుకొని తులసి మాతకు, పెద్దలకు నైవేద్యం సమర్పిస్తారు.నోములు ఉన్నవారునిష్ఠతో పండుగ జరుపుతారు. బంధువులు, మిత్రులకు ఇళ్లలోకి పిలుచుకొని విందు భోజనాలు సమర్పించి సంతోషం వ్యక్తం చేస్తారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ ఆలయంలో ఆకాశదీపం



**ఖానాపూర్ నవంబర్ 5( ప్రజా జ్యోతి) :** కార్తీక పౌర్ణమి సందర్భంగా పవిత్ర ఉత్తరవాహిని గౌతమి గోదావరి ప్రాంతాన అతి పురాతనమైన శ్రీ శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో బుధవారం కార్తీకదీపాలతో పాటు ధ్వజస్తంభానికి అత్యంత భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణతో ఆకాశ దీపాన్ని ఆలయ అర్చకులు కీర్తి రాఘవ శర్మ ఆధ్వర్యంలో అధిరోహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆకాశ దీప దర్శనాన్ని చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు అనంతరం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులువత్తులు వెలిగించారు

# విజయ్‌కుమార్ కుటుంబానికి పి.ఆర్.టి.యు. టి. ఎస్ ఆర్థిక సహాయం



**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 5 ( ప్రజాజ్యోతి ):** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఎం.విజయ్‌కుమార్ యస్.ఏ తెలుగు ఇటీవలే ఆకస్మిక మరణం పొందిన వారి కుటుంబ సభ్యులకు పి.ఆర్. టి.యు పక్షాన పి. ఆర్. టి.యు సంఘం సంక్షేమ నిధి నుండి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు చౌహ్డె, భాస్కర్, వినోద్ రెడ్డి, వై. వినోద్ రెడ్డి, బాలచందర్ ఠాక్రే, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, రమాకాంత్, మండల బాధ్యులు మహేంద్ర, నితిన్ కుమార్, సంతోష్ కుమార్, జక్కుల రవి, నర్సయ్యా, రౌతు శ్రీనివాస్, రాష్ట్ర,జిల్లా బాధ్యులు ఈశ్వర్, బుచ్చిబాబు,శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, రవీందర్ రెడ్డి, మదన్ లాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పి.ఆర్. టి.యు జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్ మాట్లాడుతూ విజయ్‌కుమార్ గారి సేవలు, విద్యారంగంలో ఆయన చేసిన కృషి మరపురాని దానిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిన ప్రేమ, నిబద్ధత అందరికీ ఆదర్శమని వారు గుర్తుచేశారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కలిగించ లని అని అన్నారు.

# బాసరలో వైభవంగాకార్తీక పౌర్ణమి ఉత్సవాలు

- ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరం
- జ్ఞాన సరస్వతీ అమ్మవారి దర్శనంతో పులకించిన భక్తులు
- ఉత్సవాలల్లో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు మరియు జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 5 ,( ప్రజాజ్యోతి ):** కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతిమంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏ ఎస్ పి లు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి త్రులను ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుప త్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధి కారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం క్యాంపు కార్యాల యంలో ఆరో గ్య శాఖ, వైద్యాధికారులతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ పట్టణాలతో పాటు గ్రామీ ణ, మారుమూల ప్రాంతాల్లో ప్ర జలకు నాణ్యమైన ఆరోగ్య సే వలు అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఉట్నూ ర్, బోథ్, బేల, గాదిగూడవంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగై న వైద్యసేవల కోసం రిమ్స్ ఆ సుపత్రికి తరలించే సౌకర్యం క ల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్ లోపం, అనీ మియాతో బాధపడుతున్న మహి ళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, చికిత్సలు అందించాలని సూ చిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ సి బ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించా రు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై స మగ్ర విశ్లేషణ జరపాలని ఆయ న సూచించారు. తల్లుల పోష కాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్యపరీక్షలు చేయించు కోక పోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువు తో పుట్టిన శిశువుల సంఖ్య పె రుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సం క్షే. మ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవా లని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయి లో తల్లుల ఆరోగ్య స్థితి, హీ మోగ్లోబిన్ స్థాయిలు, ఆ హా రపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను స మీక్షించి హై రిస్క్ కేసుల జాబి తా సిద్ధం చేయాలని సూచిం చారు. ప్రతి గర్భిణీ తల్లిని గు ర్తించి, సమయానికి వైద్యపరీ క్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వం టి విషయాల్లో సిబ్బంది చురు కుగా వ్యవహరించాలని సూ చించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, వైద్యులు అనం త్ రావు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో ఏ పేద వాడికి మేలు జరగలేదు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచా రంలో ఎంపీ జీ నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** సాధ్యంకాని హామిలిచ్చి అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం వల్ల ఏ పేద ప్రజలకు మేలు జరగలేదని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం న గేష్ అన్నారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీలను నమ్మి 79 సం. లు వృధా చేసుకున్న ప్రజలు ఈ సారి బిజెపి కి అవకాశం క ల్పించి నరేంద్ర మోడి నాయ కత్వాన్ని, కిషన్ రెడ్డి నాయక త్వాన్ని బల పర్చాలని అన్నా రు. ఈ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలసి ప్రచారం నిర్వ హిస్తు బిజెపి పార్టీ అభ్యర్థి దీప క్ రెడ్డి కి గెలిపించాలని కోరా రు.



# రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి

**✦ జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పట్టణంలో కొన సాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి, ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షాసంబం ధిత అధికారులను ఆదేశించా రు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యు లు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనా లు, మున్సిపల్, విద్యుత్ శాఖ ల అధికారులతో కలెక్టర్ సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారంగా ఆర్ యు బి, ఆర్ ఓ బి ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొ న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్య యంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తె లిపారు. భూసేకరణ, సాంకేతి క అనుమతులు తుది దశలో ఉన్నాయని వెల్లడించారు. డి సెంబర్‌లో పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చే యాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయా లని, రైల్వే అధికారులు మున్సి పల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలతో సమన్వయం కొన సాగించాలని కలెక్టర్ సూచిం చారు.శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు ఇప్పు డు సాకారమవుతున్నాయని తెలిపారు. మొత్తం రూ.94 కో ట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తి కా నుందని పేర్కొన్నారు. డిసెంబ ర్‌లో పనులు ప్రారంభమవుతా యని, అవసరమైన భూ సేకర ణకు కూడా కేంద్రం నుంచే ని ధులు అంద నున్నాయని వివ రించారు.రైతులు, విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు ఎ దుర్కొంటున్న ఇబ్బందులు తొ లగిపోతాయని తెలిపారు. ప్రా జెక్టు పూర్తయితే పట్టణం మ రింత వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. దేశంలో మొదటి సారిగా పూర్తిగా కేంద్ర బడ్జెట్‌తో ఈ తరహా ప్రాజెక్టు నిర్మించ బ డటం గర్వకారణమని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ సాంబ శివ రావు, ఆర్ అండ్‌బి అధికారులు నర్సయ్య, రాజేశ్వర్, వెంకట వేణు, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ భగ్నం



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** మహారాష్ట్రలోని గడ్చుందూర్ నివాసి ఇమ్రాన్ బాబు షేక్, ఇచ్చోడ కు చెందిన మొహమ్మద్ జాకిర్ ఒక వ్యవస్థీకృత నేర ర వాణా రాకెట్ లో పాలు పంచు కున్నారు. వీరు ఆదిలాబాద్ జి ల్లాలోని గ్రామాల్లో పశువులను సేకరించి, మొహమ్మద్ ఇమ్రాన్ కు చెందిన వాహనం ద్వారా అ నంతపూర్ మీదుగా కొచ్చిన్ లోని మహేంద్ర త్రిమూర్తి వద్దకు తరలిస్తారు. అక్కడ ఈ ఎద్దు లను ఎక్కువ ధరకు విక్రయిం చేవారు. వారికి సఫాన్ హనీఫ్ సేథ్, అస్లాం, మెహబూబ్ అలీ ఖురేషి సహాయం చేసేవారు.

**సంఘటన వివరాలు**

ఇదే క్రమంలో, గత సోమవారం నాడు మొహమ్మద్ జాకిర్, షేక్ ఇమ్రాన్ ఇచోడ మార్కెట్ నుం డి 16 ఎద్దులను కొనుగోలు చే సి,అదనంగా 3 ఎద్దులను దొం గిలించారు. మొహమ్మద్ ఇమ్రా న్ వాహనంలో వాటిని కొచ్చిన్ కు తరలిస్తుండగా, ముందస్తు సమాచారం ఆధారంగా వారిని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. త దుపరి చర్యలుకేసు నమోదు చేయబడింది. ఈ కేసులో పా లు పంచుకున్న 10 మందిలో 8 మందిని రి మాండ్‌కు తర లించారు.మిగిలిన ఇద్దరు నిం దితులు పరారీలో ఉన్నారు.

# జిన్నింగ్ మిల్లుల యజమానులు నిరవధిక సమ్మె వాయిదా

**నేటి నుండి యదావిధిగా కొను గోళ్లు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర మంత్రి, ఏపీసీ, సెక్రటరీ, సీసీఐ సిఎండీ, జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ర వీందర్ రెడ్డి మధ్య జరిగిన చ ర్చల నేపథ్యంలో నవంబర్ 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ని రవధిక సమ్మెను వాయిదా వే యడం జరిగిందని జిల్లా కలెక్ట ర్ రాజార్షి షా తెలిపారు.నేటి నుండి మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లులలో మొక్కజొ న్న (ప్రోక్యూర్‌మెంట్) కొనుగో లు కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన తె లిపారు. జిల్లా మార్కెటింగ్ అధికారులు ఈ సమాచారాన్ని రై తులకు విస్తృతంగా చేరేలా ప్ర చారం చేయాలని కలెక్టర్ ఆదే శించారు.



# శివా మార్కండేయ ఆలయంలో జ్వాలాతోరణం

**ఖానాపూర్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జ్వాలాతోరణం మహోత్సవం, ఆకాశ దీపోత్సవం ఆలయ అర్చకులు పిస్పాటి పాపారావు ఘనంగా నిర్వహించారు అనంతరం మహిళా మాతృమూర్తుల దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గడదాసు రవిచరణ్ బిల్లా శంకర్ తో పాటు పద్మశాలి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికీ మున్నూరు కాపు సేవా మిత్రా మండలి చేయూత



**అదిలాబాద్ టౌన్ నవంబర్ 5 ( ప్రజాజ్యోతి ):** అదిలాబాద్ మండలం అర్లి (బి ) గ్రామానికి చెందిన మార్చెట్టి సురేఖ, పెద్దపెల్లి ప్రేమల అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారికి ఆదిలాబాద్ మున్నూరుకాపు సేవా మిత్ర మండలి నుంచి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సేవ మిత్ర సభ్యులు తోట శివన్న, దొంతుల మధు, , రాసం రాజు, వద్దీ రవి,సుంకరి సంతోష్, ఆకుల వెంకన్న. ఐటీ సాయి .పెద్దపల్లి భూమన్న తదితరులు పాల్గొన్నారు

# అడెల్లి పోచమ్మ అలయాన్ని సందర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

**సారంగాపూర్, నవంబర్ 05,ప్రజా జ్యోతి:** మండలం లోని అడెల్లి మహా పోచమ్మ పున:ప్రతి ష్టపన లోభాగంగా మూడవ రోజున నిత్య నిది,చండిహెూమం,పల పుష్ప దివాసం జరిగింది.ఈ కార్యక్రమనికి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హాజరైయ్యారు అనంతరం పల పుష్పలను సమర్పించరు.ఆలయ అధికారులు బాలా ఆలయంలో ప్రతేక పూజలు చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ భోజగౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపార వేత్త అల్లోల మురళి దర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి అయిర నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి, విద్య సాగర్ రెడ్డి, రాజేశ్వర్ రావు,గజానంద్ రావు, ఎస్కే సలీమ్,ఆలయ డైరెక్టర్ లు, నాయకులు, అమ్మ వారి స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హామ్ పథకం ద్వారా ముధోల్ నియోజకవర్గంలో 135 కిలో మీటర్ల పంచాయితీ రాజ్ రోడ్ల నిర్మాణం

**మొదటి దశలో 25 రోడ్ల నిర్మా ణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ము ధోల్ నియోజకవర్గంలో హామ్ పథకం కింద 25 రోడ్ల నిర్మాణా నికి మొదటి దశలో నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలి పారు. బుధవారం హైదరాబాద్ నుండి అయన ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే ప్రభు త్వం టెండర్ ప్రక్రియ ప్రారంభిం చి, పనులు చేపడు తుందన్నా రు. దార్ కుభీర్ టూ బ్రహ్మేశ్వ ర్ ( 7.30 కి. మీ.) రంజని తాం డ వయా జామ్ గాంవ్ అండ్ రంజని (6.70 కి. మీ. )నేషనల్ హైవే నుండి భోసి (2.05 కి. మీ.) హంగిర్గా నుండి దహెగాం ( 4.70 కి. మీ.)మొగిలి టూ జాల వయ మాసల్గా కళ్యాణ్ (7.40 కి. మీ.)జె ఎస్. రోడ్ టూ హిప్పెల్లి తండా (4.50కి. మీ) జె. ఎస్. రోడ్ టూ ఝరి వయ వడరి (7.47 కి. మీ.) ముధోల్ టూ ఎల్వత్(2.10కి. మీ)గన్నోరా టూ సురేల్లి వయా కీర్గుల్, ఓని. కౌట, సాలాపూర్ (11.00కి. మీ)జడ్. పి. రోడ్ టూ ఎడ్ బిడ్ వయా కారేగాం (4.50కి. మీ.) ముధోల్ టూ ధ ర్మబాద్ అప్ టూ ఎల్వత్ (7.6 0 కి. మీ.) మీర్జాపూర్ టూ సి ద్దూర్ ( 2.10.కి. మీ.) తిమ్మా పూర్ టూ ఓలా(2.70.కి. మీ.) ఓలా టూ అంబుగామ్, మదన్ పూర్, పంగర్ పహాడ్( 9.50 కి. మీ)ఎస్.ఆర్.ఎస్. పి. రోడ్ లోకేశ్వరం వయా మన్మధ్ (6.45 కి. మీ.)పోట్పెల్లి బి. టూ లోకేశ్వరం (10కి. మీ.)మన్మధ్ జ డ్. పి రోడ్ టూ నగర్ ( 3.94 కి. మీ.) వటో లి రాయపూర్ కాండ్లి టూ అర్లి ( 5.91కి. మీ) సేవాలాల్ తండా టూ హోవర్గ (8.60 కి. మీ.)తరోడా టూ రా యపూర్ కాండ్లి వయా ఎడ్ బిడ్.తండా ( 5.30 కి. మీ.) బామ్ని వయా తురాటి (3.70 కి. మీ.)అర్లి కె టూ వయా డొం గర్గావ్ టూ ఓల్డ్ దొంగర్గాం (4.8 0 కి. మీ.) నందన్ టూ తురాటి (2.29 కి. మీ.) రోడ్లను నిర్మించ నున్నామని తెలిపారు. ఆదే వి ధంగా ఆర్ అండ్ బి పరిధిలో పెద్ద మొత్తంలో రోడ్లను నిర్మిం చనున్నట్లు చెప్పారు. 300 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మా ణం చేపట్టేలా ప్రణాళికల ప్ర ణాళికలు రూపొందించామ న్నారు. మొదటి దశలో ముధో ల్ నియోజకవర్గంలో పెద్ద మొ త్తంలో రోడ్ల నిర్మాణానికి ప్రాధా న్యత నిచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీత క్క, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూ పల్లి కృష్ణారావుకు ధన్యవాదా లు తెలిపారు.

# ప్రజలలో పోలీసు వ్యవస్థ పై ఉన్న గౌరవం పెంచేలా విధులు చేపట్టాలి







**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 5, (ప్రజా జ్యోతి):** బుధవారం మహారాష్ట్రతో సరి హద్దుతో గల బేలా పోలీస్ స్టేష న్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవ రణను పరిశీలించి పరిశు భ్రత తో పోలీస్ స్టేషన్ నిర్వహించా లని సూచించారు. ఈ సంద ర్భంగా సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌర వంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలపై సిబ్బందిని కేటా యించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. బా ధితుల సమస్యలను పరిష్క రించినప్పుడు పోలీసు పట్ల గౌరవం, నమ్మకం, మరియు పోలీసు వ్యవస్థపై ఉన్న పేరు పెరుగుతాయని సూచించారు. ప్రజలను విజిబుల్ పోలీసింగ్ కనబడే విధంగా ప్రతిరోజు ప్రజలతో మమేకమై విధులను నిర్వర్తిస్తూ ఉండాలి. జాతీయ రహదారి ఉన్నందున ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. అదేవిధంగా సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ద్విచక్ర వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. గ్రామాల వారీగా సిబ్బందిని కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. విపిఓ ద్వారా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న ప్రతి ఒక్క అసాంఘిక కార్యకలాపా లు, పూర్తి సమాచారం రాబ ట్టాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి సమాచారం, గంజా యి రవాణా, గంజాయి పం డించడం ఇలాంటి వాటి సమా చారం రాబట్టేందుకు పటిష్టమై న సమాచార వ్యవస్థను అభి వృద్ధి చేసుకోవాలని సూచిం చారు. గ్రామాలలో గ్యాంబ్లింగ్, గేమింగ్ లాంటివి జరగకుండా చూడాలన్నారు. జిల్లా స్థాయి లో ఏర్పాటు చేసిన శిక్షణ తర గతులలో పాల్గొని సిబ్బంది ని శ్నాతులుగా కావాలని ఎలాం టి తప్పులు చేయకుండా రికా ర్డుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షి స్తూ కోర్టు కేసుల ప్రస్తుత స్థితి గతులు నేరస్థులకు వారెంట్లు సమన్లు సరైన సమయంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు రివార్డు ప్రశంసా పత్రా లను బహుకరించి అభి నందిం చడం జరుగుతుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంటింటా తులసిమాత కళ్యాణాలు

**ప్రతి ఇంట పందిళ్లు దీప కాంతులు**

**ఖానాపూర్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి ):** హైందవ సాంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన శివ కేశవుల ఇష్ట మైన కార్తీక మాసంలో జరిగే తులసి కళ్యాణాలు నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ ప్రాంతంలో ఇంటింటా ఘనంగా కార్తిక పౌర్ణమి బుధవారం జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రాథ కాలంలోనే ఇంటి ఆడపడుచులు నిద్రలేచి శుభ్రపరచుకొని ఇంటి ముందు రంగవల్లులు వేసి ఉదయపు దీపాలను,ధర్వజలకు ఇరువైపులా వెలిగించారు అనంతరం నిత్యం పవిత్రంగా పూజించే తులసి గద్దెకు రంగులద్ది పందిరి వేసి మామిడాకులు బంతిపూలతో సహా రకరకాల పూలతో అలంకరించి తులసి చెట్టు పక్కన ఉసిరి కొమ్మను లేదా ఉసిరి చెట్టును ఉంచి కళ్యాణం జరపడం జరిగింది కాగా ఈ మేరకు ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి భార్య భర్తలతో సహా పిల్ల పాపలు కలిసి శ్రీకృష్ణ తులసి ఆరాధనలు చేసి పత్తితో చేసిన 365 వత్తులు ఒక మట్టి చిప్పలో నెయ్యి పల్లి, నువ్వుల నూనె లలో తడిపి వెలిగించి కాల్చడం వల్ల గత సంవత్సరం పాటు జరిగిన అవరోధాలు చెడులు తొలగి మంచికి స్వాగతం పలికేందుకు అగ్నికి ఆహుతి ఇస్తారని నానుడి సత్యం. ఈ వత్తులు ఆడవాళ్లే వెలిగించుకోగా మోహిని వత్తులని ప్రత్యేకంగా మగవాళ్లు సైతం సాంప్రదాయంగా కాల్చడం వల్ల వారిలో ఉన్న కామ క్రోధ మద మశ్చర్యాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక ఇంటి పసి పాపలు పిల్లలు వత్తులు వెలిగించడం వల్ల వాళ్ళకి శాంతి ఆయురారోగ్యాలతో పాటు మంచి విద్య లభిస్తుందన్న నమ్మకం తో అత్యంత భక్తిశ్రద్ధలతో తులసి మాత ముందు కళ్యాణ అనంతరం ఈ వత్తులు వెలిగిస్తారు తదుపరి పెళ్లయిన మహిళలు ఒక పాత్రలో బియ్యం పోసి దానిపై ఉసిరికాయ ఆపై కొవ్వత్తి వెలిగించి భర్తలకు లేదా పురోహితులకు పండితులకు యధాశక్తిగా దక్షిణ సమర్పించి దానం చేయడం వల్ల ఇంట్లో శాంతి సౌభాగ్యాలు కలుతాయని సనాతనంగా పూర్వికులు పండితులు చెప్పిన విధానాన్ని పాటించి భక్తి శ్రద్ధలతో కళ్యాణం జరుపుకున్నారు. అనంతరం శ్రీకృష్ణునికి ఇష్టమైన ఆహారం పాలు పెరుగులో అటుకులతో పాటు జామ కాయ వప్పులు నువ్వులు చక్కరి ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి స్వీకరిస్తారు. ఈ విధంగా హిందూ హైందవ సాంప్రదాయంలో రకరకాల పండుగల్లో ప్రాచీనంగా ఒక మంచిసూక్తి తో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందో విధంగా భగవంతుని తలుచుకుంటూ పండగలు రావడం సంతోషంతో పాటు ఆనందాన్ని ఇస్తాయని పలు కుటుంబాలు "ప్రజా జ్యోతి"తో వ్యాఖ్యానించారు

